పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# గుర్తేడు పోలీస్ సిబ్బందికి మలేరియా



**వై రామవరం /గుర్తేడు, పెన్ పవర్,జూలై 19 :** గుర్తేడు పోలీస్ సిబ్బందికి మలేరియా షోకడంతో నిరోధక చర్యలు తీసుకోవడం జరిగిందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.

గుర్తేడు పోలీస్ స్టేషన్ సిబ్బందిలో మలేరియా జ్వరాలు రికార్డ్ అయ్యాయి అని తెలిపారు. దీని నిరోధకంలో భాగంగా స్టేషన్ పరిధిలో పాగింగ్ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా దోమల నివారణకు స్ప్రేయింగ్ చేయడం కూడా జరిగిందని తెలిపారు. ప్రస్తుతం




ఏజెన్సీలో మలేరియా జ్వరాలు నమోదు అవుతున్న కారణంగా అందరూ తగు జాగ్రత్తతో ఉండాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

# సమాజ సేవలను మరింత విస్తరించాలి



**పెన్ పవర్ ఉంగుటూరు, జులై 19:**బాధ్యతలు చేపట్టిన మానవత ఉంగుటూరు మండల నూతన కార్యవర్గం

మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కండెపు సూర్యనారాయణ పిలుపునిచ్చారు.

ఉంగుటూరు మండల మానవత నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం రాత్రి నారాయణపురంలోని లయన్స్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడిగా విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి దొంతల విజయకుమార్, కార్యదర్శిగా రాజానా సతీష్, కోశాధికారిగా రాజానా సతీష్, ఉపాధ్యక్షుడిగా తమ్మిన శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శిగా రామిరెడ్డి వెంకటరెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

కార్యవర్గ సభ్యులుగా గుండుమోలు తాతారావు, చిన్నం అనిల్‌కుమార్, డాక్టర్ వేగేశ్న సూర్యనారాయణరాజు, బొప్పిడి ప్రతాప్ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో విస్తరణ కమిటీ ఛైర్మన్ సాగిరాజు జానకిరామరాజు, ప్రాంతీయ చైర్మన్ పుప్పాల గోపీ, సీనియర్ మానవత సభ్యులు కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, గుణ్ణం బుల్లెబ్బాయి, శీతాల సత్యనారాయణ, పర్యావరణ పరిరక్షణ కమిటీ ఛైర్మన్ మోహనరావు, ఉమ్మడి జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ రామిశెట్టి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించి, సమాజ సేవలో మరింత చురుకుగా పనిచేయాలని ఆకాంక్షించారు.

# గోదావరి విషాదం. బాధితులకు జనసేన భరోసా





- చేపల వేటలో మృతి చెందిన ఐదుగురు గిరిజనుల కుటుంబాలను పరామర్శించిన జనసేన నాయకులు

**చింతూరు, పెన్ పవర్, జూలై 19:**ఎటపాక మండలం గొమ్ము కొత్తగూడెం గ్రామానికి చెందిన 11 మంది గిరిజనులు శనివారం ఉదయం గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఐదుగురు మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. మృతుల్లో ఇద్దరు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారు. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి పోలవరం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు. మృతుల కుటుంబాలకు తక్షణ సాయంగా ఒక్కో కుటుంబానికి రూ.25 వేల చొప్పున అందజేయాలని ఆదేశించడంతో పాటు, ప్రభుత్వం అన్ని విధాలుగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. దీంతో జిల్లా అధికారులు వెంటనే గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆదివారం ఎటపాక, చింతూరు మండలాల జనసేన నాయకులు గొమ్ము కొత్తగూడెం గ్రామాన్ని సందర్శించి మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో జనసేన పార్టీ, కూటమి ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మారాసు గంగాధర్, కొమ్ము వెంకటేష్, బేడే సతీష్, తీగల కవిత, తీగల రవి, నాగులంచు కార్తీక్, తత్రపల్లి సత్యనారాయణ, వెంకన్న బాబు, పొందు రమణయ్య, మైప సాయి, చుక్క కార్తీక్, మంద సాయి కిరణ్, గద్దల ప్రవీణ్, మందా శివాజీ, ఇసంపల్లి సాయికుమార్, గద్దల వీరేంద్ర, నాగార్జున తదితరులు పాల్గొన్నారు. జనసేన నాయకులు బాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతూ, ప్రభుత్వం ప్రకటించిన సహాయంతో పాటు అవసరమైన అన్ని విధాల సహకారం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# బ్రాహ్మణులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి






- రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రామ్ ప్రసాద్
- రాష్ట్ర స్థాయి బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం

**రాజమహేంద్రవరం , పెన్ పవర్, జూలై 18:**
రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణుల రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలని, ఎక్కడ బ్రాహ్మణుల సంఖ్యాబలం ఉందో అక్కడ బ్రాహ్మణులు పోటీచేయడానికి సిద్ధపడితే తాను స్థానిక సంస్థల్లో సీట్లు ఇప్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లతో మాట్లాడతానని ఎపి బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ కె.బుచ్చి రామ్ ప్రసాద్ భరోసా ఇచ్చారు. బ్రాహ్మణ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు, జేఏసీ అధ్యక్షుడు భమిడిపల్లి వెంకట రమణ మూర్తి (భమిడిపల్లి బాబు) అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం రాజమహేంద్రవరం జెఎన్ రోడ్‌లో ఉన్న మన్యం గార్డెన్స్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున తరలివచ్చిన బ్రాహ్మణ సంఘాల నాయకులు, యువత, మహిళలతో మన్యం గార్డెన్స్ కళకళలాడింది. ఈ సభను బుచ్చి రామ్ ప్రసాద్, మాజీ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య, రాష్ట్ర నాయకులు టివి శ్రీరామ మూర్తి, యనమండ్ర సాయి సురేష్, గార్లపాటి విజయకుమార్, కోనూరి సతీష్, గుడూరి శేఖర్, ఆకెళ్ల నారాయణ మర్తి, పివి ఫణికుమార్ తదితరులు జ్యోతి వెలిగించి సభను ప్రారంభించారు. ఇంకా ఈ సభకు మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, వైసిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ, డిసిసిబి మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు తదితరులు హాజరై బ్రాహ్మణులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బుచ్చి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో మేరకు కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణుల సంక్షేమానికి చర్యలు చేపట్టిందన్నారు. త్వరలోనే సబ్సిడీ రుణాలను కూడా ఇచ్చేందుకు సిద్ధం చేస్తోందన్నారు. బ్రాహ్మణులు సంఘటితమైన త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసి రాజకీయ ప్రాతినిధ్యం పెంచుకుంటే అన్ని సమస్యలు పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇంత భారీ స్థాయిలో సభను నిర్వహించిన భమిడిపల్లి బాబును అభినందించారు. గోదావరి పుష్కరాలకు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా గుర్తింపు కార్డులు ఇస్తామని ప్రకటించారు. జేఏసీ నాయకులు ఇచ్చిన వినతి పత్రంలో ఉన్న అన్ని అంశాలను సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. మిగిలిన నాయకులు మాట్లాడుతూ బ్రాహ్మణులు ఎక్కడ ఉన్నా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని, మన గళం.. మన బలం అన్న నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలో బ్రాహ్మణుల గౌరవాన్ని మరింత పెంచడంతో పాటు నామినేటెడ్ పోస్టులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేసారు. భమిడిపల్లి బాబు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం నిర్వహించడానికి సహకరించిన, విచ్చేసిన బ్రాహ్మణ సంఘీయులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాల వారీగా ఇటువంటి సమావేశాలు నిర్వహించి పెద్ద స్థాయిలో బ్రాహ్మణ గర్జన నిర్వహించడానికి సన్నాహాలు చేయాలని సూచించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన బ్రాహ్మణ సంఘీయులకు ఆత్మీయ విందు ఇచ్చారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు కోలగంటి రమేష్, రెండుచింతల శ్రీనివాస్, భాగవతుల అయ్యప్ప, కోలగంటి నాగరాజు, పోరంకి సాయి, టిఎస్ఆర్ శర్మ, ముత్య శంకర్, నాని, దువ్వూరి గోపి, కల్లూరి వెంకటేష్, పెండ్యాల భవానీ, చెరుకుపల్లి సంతోష్, వేలూరి శ్రీధర్, తేజోమూర్తుల నరసింహ మూర్తి, ముత్య సత్యనారాయణ, దూర్వాసుల సత్యనారాయణ, పన్నాల లక్ష్మి సంతోషి, బులుసు శర్మ, నిమిషకవి వెంకటేష్,

నగర ప్రముఖులు డాక్టర్ టివి నారాయణరావు, వాడ్రేవు వేణుగోపాల్, నందూరి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# శాకంబరీ అలంకరణలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చిన శ్రీ వర కనకదుర్గ అమ్మవారు

**పెన్ పవర్ । ఉంగుటూరు । జులై 19**

కైకరం గ్రామ తూర్పు వీధిలోని శ్రీ వర కనకదుర్గ అమ్మవారు ఆషాఢ మాసోత్సవాల సందర్భంగా ఆదివారం శాకంబరీ అలంకరణలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు.

పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పుష్పాలతో అత్యంత సుందరంగా అలంకరించిన అమ్మవారి రూపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఉదయం నుంచే గ్రామ మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ కుటుంబాల ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుభిక్షం కలగాలని ప్రార్థనలు చేశారు.

ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి, ప్రశాంతంగా దర్శనం జరిగేలా చర్యలు చేపట్టారు.



శాకంబరీ అలంకరణలో శ్రీ వర కనకదుర్గ అమ్మవారి దివ్య దర్శనం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# అగ్ని ప్రమాద బాధిత గిరిజన కుటుంబానికి యూటీఎఫ్ అండ





### తక్షణ సహాయం అందజేత.. వారం రోజుల్లో మరింత సాయం చేస్తామని హామీ

**గంగవరం, పెన్ పవర్ జూలై 19:** విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఇల్లు పూర్తిగా దగ్ధమై సర్వస్వం కోల్పోయిన గిరిజన ఉపాధ్యాయురాలి కుటుంబానికి యూటీఎఫ్ అండగా నిలిచింది. గంగవరం మండలం చీడిపాలెం ఎంపీపీ పాఠశాలలో పనిచేస్తున్న గిరిజన ఉపాధ్యాయురాలు ముర్ల శుభలక్ష్మి కుటుంబానికి చెందిన రంపచోడవరం మండలం చుప్పరిపాలెం గ్రామంలోని ఇల్లు శనివారం సాయంత్రం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో విలువైన వస్తువులు, దుస్తులు, విద్యార్హత ధ్రువపత్రాలు, భూమి పత్రాలు సహా ఇంట్లోని సామగ్రి మొత్తం అగ్నికి ఆహుతైంది. దీంతో కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో మిగిలారు. ఈ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) గంగవరం మండల శాఖ నాయకులు ఆదివారం చుప్పరిపాలెం గ్రామాన్ని సందర్శించారు. మండల అధ్యక్షుడు కారం బొజ్జిదొర, ప్రధాన కార్యదర్శి సీహెచ్ రామకృష్ణారెడ్డి, మహిళా అధ్యక్షురాలు లోత రుక్మిణిదేవి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులను, వృద్ధులైన తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబానికి యూటీఎఫ్ మండల శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.తక్షణ సహాయంగా 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారం రోజుల్లో మండలంలోని యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయుల సహకారంతో మరింత సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కృష్ణ, మండల గౌరవ అధ్యక్షుడు సీహెచ్ రాంబాబు, జిల్లా కౌన్సిలర్ వెంకన్నదొర, సీహెచ్ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి కారం రాంబాబు, పి. విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

